


# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

30 మార్చి ,2025 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# జేఎన్టీయూహెచ్‌లో కీలక బదిలీలు, ప్రొఫెసర్ల నియామకాలు

- ఉత్తర్వులను జారీ చేసిన జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు
- యూనివర్సిటీ పరిధిలోని కొన్ని ముఖ్యమైన బోధనా సిబ్బంది బదిలీలు, నియామకాలు
- పారదర్శకత, సమర్థత కోసం పరీక్ష విభాగంలో సైతం మార్పులు



**కూకట్‌పల్లి, మార్చి 29, నవభూమి ప్రతినిధి:** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్ యాజమాన్యం కీలక బదిలీ నిర్ణయాలను ప్రకటించింది. పరిపాలనా కారణాల రీత్యా పలు మార్పులు చేపట్టారు. తాజా ఉత్తర్వుల ప్రకారం, యూనివర్సిటీ పరిధిలోని కొన్ని ముఖ్యమైన బోధనా సిబ్బంది బదిలీలు, నియామకాలు అమలు చేయబడ్డాయి. వైస్-చాన్సలర్ ఉత్తర్వుల ప్రకారం, కొన్ని అధ్యాపకులకు కొత్త నియామకాలు చేయబడినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు వెల్లడించారు. వారు అందించిన వివరాల ప్రకారం...మెకానికల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్, అలుమ్నీ వ్యవహారాల డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ జె. సురేష్ కుమార్‌ను జగిత్యాల జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్‌గా నియమించారు. ఈ నియామకం డిప్యూటేషన్‌పై ఉండగా, తదుపరి ఉత్తర్వుల వరకు కొనసాగనుంది. అలాగే జగిత్యాల జేఎన్టిహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్న డాక్టర్ బి. ప్రభాకర్‌ను ఆ పదవి నుంచి తప్పించి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా నియమించారు. అదేవిధంగా...సీనియర్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్‌గా, ఇన్నొవేటివ్ లెర్నింగ్, టీచింగ్ డైరెక్టర్‌గా, అడ్మిషన్స్ ఇన్‌చార్జిగా ఉన్న డాక్టర్ జి. కృష్ణ మోహన రావును, జే ఎన్ టి యు హైదరాబాద్‌లో యూనివర్శిటీ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ మార్పు కారణంగా డాక్టర్ ఎ. అరుణ కుమారి బాధ్యతల నుంచి విముక్తి పొందారు.

జె ఎన్ టి యు హెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీ లో సీనియర్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్‌గా ఉన్న డాక్టర్ బి. బాలు నాయక్‌ను, అడ్మిషన్స్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ నియామకం అనంతరం డాక్టర్ జి. కృష్ణ మోహన రావు ఈ పదవి నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు.

కాగా జే ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, హైదరాబాద్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ ఎ. చెన్నకేశవ రెడ్డిని, ఇన్నొవేటివ్ లెర్నింగ్, టీచింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ నిర్ణయంతో డాక్టర్ జి. కృష్ణ మోహన రావు ఈ బాధ్యతల నుంచి తొలగించబడ్డారు.

జేఎన్టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, హైదరాబాద్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ పి. భ్రమరను, అలుమ్నీ వ్యవహారాల డైరెక్టర్‌గా నియమించారు. ఈ మార్పుతో డాక్టర్ జె. సురేష్ కుమార్ తన పదవి నుంచి విముక్తి పొందారు.

**పరీక్షల విభాగంలో మార్పులు...**

యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆదేశాల ప్రకారం పరీక్ష విభాగంలో పరిపాలనా కారణాల దృష్ట్యా కొన్ని ముఖ్యమైన మార్పులు చేపట్టారు. ఈ మార్పులు పరీక్షల నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా తీసుకున్న నిర్ణయాలుగా భావిస్తున్నారు. బదిలీ చేసిన వివరాల ప్రకారం...

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్, జే ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కళాశాల (సైన్స్, టెక్నాలజీ) లో పనిచేస్తున్న డాక్టర్ ఎం. నాగరత్న ను యూనివర్సిటీ పరీక్షల విభాగంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా నియమించారు. వీరు తదుపరి ఉత్తర్వులు అందించేవరకు ఈ పదవిలో కొనసాగుతారు.

కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్, ప్రస్తుతం జే ఎన్ టి యు హెచ్ యూ సి ఈ జె నుండి డిప్యుటేషన్‌పై ఉన్న డా. కె. షాహు ఛత్రపతి ని యూనివర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ బాధ్యతల నుంచి తప్పించారు. వీరిని జగిత్యాల జేఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు.

ఐతే...జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ పరీక్షల విభాగంలో కీలక మార్పులు చోటు చేసుకోవడం వల్ల పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన వంటి అంశాల్లో మరింత పారదర్శకత, సమర్థత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మార్పులు విద్యార్థులకు మేలు చేకూర్చేలా ఉండాలని యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ బదిలీలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత బోధనా సిబ్బంది వెంటనే తమ కొత్త హోదాల్లో బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది. యూనివర్సిటీ పరిపాలనా మార్పులపై విద్యార్థులు, అధ్యాపకుల నుంచి ఎలా స్పందన వస్తుందనేది చూడాలి. కాగా, తదుపరి మరిన్ని నియామకాలు, బదిలీల గురించి త్వరలో అధికారికంగా తెలియజేయనున్నట్లు యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో శనివారం నాడు కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్‌లో గల కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య ఓ విషయంలో వాగ్వాదం జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి భయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కాల్పుల ముందు అసలు ఏం జరిగిందనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. కాల్పుల సంఘటనకు సబంధించి సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కాల్పులకు కారణమైన ఇద్దరు దుకాణాదారుల మధ్య పాతకక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.




# దేశాభివృద్ధి కోసమే 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 29:** మన దేశం అభివృద్ధి కోసం ఒకే దేశం ఒకే ఎన్నికలు ఎంతో అవసరం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ అన్నారు. కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, విడియా కాలనీ, జెపిఎన్ నగర్, దోవా కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984లోనే కోరినప్పటికీ మెజారిటీ లేకపోవడం వలన అప్పుడు కాలేదని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఎన్నికల ఖర్చు తగ్గింపు, ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు. అమెరికా, స్వీడన్, దక్షిణాఫ్రికా, మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారని గుర్తు చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల అంచనా వ్యయం రూ.35 లక్షల కోట్లు అయిందని, జమిలి ఎన్నికల వల్ల రూ.4.5 లక్షల కోట్లు మిగులుతాయని తెలిపారు. మొదటి దశలో లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించిన తర్వాత 100 రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయి కానీ స్థానిక పార్టీల ప్రాముఖ్యతకు ఎలాంటి ఇబ్బందులు



ఉండవన్నారు. అన్నీ అనుకూలంగా జరిగితే 2029 సంవత్సరం నాటికి అమలు చేస్తే 2034 నాటికి పూర్తి స్థాయిలో అమలు అవ్వడానికి అవకాశం ఉందన్నారు. ప్రపంచ పటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే భారత ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయమని పేర్కొన్నారు. ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, ఇక ముందు ఏంచేసినా దేశాభివృద్ధి కోసమేనన్నారు. ప్రతి కాలనీ, బస్తీలలో ఒకే దేశం ఓకే ఎన్నిక అంశంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని బిజెపి నేత రవికుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్, మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్, అంకమ్మ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నరకడం కంటే మనుషులను చంపినంత పని అని సుప్రీంకోర్టు తీర్పు

**చేగుంట మార్చు 30 నవభూమి–** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు. చెట్లను నరకడం అంటే. మనుషులను చంపినంత పని అని తీర్పు ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చెట్ల విషయంలో మనిషిని చంపినంత పని అని తీర్పు ఇవ్వడం మంచి విషయమే కానీ ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి ప్రభుత్వంలో ఉన్నంత అధికారులు జోస్యం చూస్తున్నారా రోడ్డు అంచుకు కరెంటు స్తంభాలు వేయడం ఆ స్తంభాల వైర్ల కింద చెట్లు నాటడం ఆ చెట్లను నరకడం ఇది ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉంది మరి ఇది ప్రభుత్వ ఉన్నంత అధికారులకు తెలియని తనమా తెలిసిన తనమా ప్రజా దానాన్ని వృధా ఖర్చు పెట్టడంతో పాటు చెట్లను నరకడం జరుగుతూనే ఉంది ప్రభుత్వ ఉన్నంత అధికారులకు నేను ఇచ్చే సలహా ఒకటే రోడ్డుకు అంచున కరెంటు స్తంభాలు వేరే ఏ విధమైన స్తంభాలైనా నాటకూడదు రోడ్డు అంచు నుండి దాదాపు 50 అడుగుల అవతల స్తంభాలను నాటాలి అప్పుడు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటిన ఎలాంటి ప్రమాదం ఉండదు నరకడం జరగదు కావున ప్రభుత్వం ఏ విధంగా అధికారులు స్పందిస్తారో నాకు తెలియదు కానీ నేను చెప్పే సలహా పాటిస్తే చెట్లకు కరెంటు స్తంభాలకు ఎలాంటి ప్రమాదం జరగదు అని ఉన్నంత అధికారులను కోరుతు డిమాండ్ చేస్తున్నాను

# తెలుగు నూతన సంవత్సరాది శుభాకాంక్షలు : అయిత పరంజ్యోతి



**మెదక్ మార్చు 30 నవభూమి–** జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలను ప్రముఖ సంఘ సేవ కర్త ఐత పరంజ్యోతి తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని, శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ.. తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి



**చేగుంట మార్చు 30 నవభూమి–** మెదక్: జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలను టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని, శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ.. తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# దిర్సంపల్లి తండాలో పౌర హక్కుల దినోత్సవం



**పరిగి,మార్చి 29 (నవభూమి)** వికారాబాద్ జిల్లా, దోమ మండలం దిర్సం పల్లి తండా లో శనివారం నాడు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఆర్ ఐ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్ నర్సింలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### చేవెళ్ల ఏసీపీ కిషన్



**చేవెళ్ల, మార్చి 29 నవభూమి :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద మున్సిపాలిటీ వార్డులో శనివారం ఏసిపి కిషన్,సీఐ భూపాల్ శ్రీధర్ లు 6వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏసీపీ కిషన్ సీఐ శ్రీధర్ భూపాల్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి క్రిష్ణరెడ్డి. చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి. యువనాయకుడు డాక్టర్ వైభవరెడ్డి, ఊరెళ్ల మాజీ సర్పంచ్ జహంగీర్. పామేనా మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి, శీలం ప్రతాప్ రెడ్డి మంగలి అంజయ్య, గణపురం శేఖర్, అనిల్ పాల్గొన్నారు

# ఎండిన వరి పంటను ప్రభుత్వ అధికారితో కలిసి పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధర్గేష్



**వీపనగండ్ల మార్చి 30 నవభూమి–** రోజు రోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతకు బావులు, బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఆరుగాలం శ్రమించి, లక్షల్లో పెట్టుబడి పెట్టి పండించిన పంట చివరి దశకు చేరుకుంటున్న దశలో పంటకు సరిపడా నీరు లేక చేతికి వచ్చిన పంటలు ఎండిపోవడం చాలా బాధాకరం. వీపనగండ్ల మండల గోవర్ధనగిరి గ్రామంలో రైతులు యాసంగిలో తమ సొంత వ్యవసాయ బావులు, బోరు బావులు, జూరాల ఎడమ కాలువ నీటిని ఆధారంగా చేసుకుని గుంటి కర్ణాకర్ ఆరు ఎకరాలు, గుంటి బాలరాజు ఒక ఎకరం, గుంటి నరసింహ ఒక ఎకరం, గట్టు సురేష్ నాలుగు ఎకరాలు, గట్టు బేబీ రెండు ఎకరాల్లో వరి సాగు చేశారు. చేతికి అంది వచ్చిన పంట పూర్తిగా ఎండిపోయింది. వేలు, లక్షల్లో పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతులు వాపోయారు. ఇది కూడా ప్రకృతి వైపరీత్యంగా భావించి ప్రభుత్వం వెంటనే బాధిత రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొలమోని దర్గేష్ డిమాండ్ చేశారు

# సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్‌పై విచారణ జరిపాలి

**గార్ల, నవభూమి, మార్చి 29:** సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు సాగు, తాగునీరు ఇవ్వాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం గార్ల అంబేద్కర్ భవన్ లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ 2016లో రోళ్ళపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ప్రతిపాదిత ప్రాజెక్టు నమూనా మొత్తాన్ని మార్చేసి ఇల్లందు, మహబూబాబాద్..

# దిర్సంపల్లిలో సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత




**పరిగి,మార్చి 29 (నవభూమి)** దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో సమస్యల పైన సిపిఎం నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సౌకర్యం మెరుగుపరచి ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ లేని వారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారికి అందజేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి సీసీ కెమెరాలు పనిచేయడం లేదు కాబట్టి తిరిగి వాటిని వాడుక లోకి తీసుకరావాలన్నారు.తలారి హనుమంతు ఇంటి దగ్గరలో సింగిల్ పీస్ మోటార్ నడిపించాలి కుడి చెరువు కట్ట మైసమ్మ దగ్గరలో సింగిల్ ఫేస్ బుడ్డి షాక్ సర్కిట్ ఉన్నందున అక్కడ గ్రామ పంచాయతీ మోటర్ కాలిపోవడం జరిగింది మరియు అట్టి బుడ్డి ద్వారా కనెక్షన్ ఉన్నటువంటి కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారు కావున సురక్షిత ప్రాంతంలో బుడ్డిని ఏర్పాటు చేయాలి రేషన్ కార్డులలో కొత్త పేర్లు చేర్చడానికి దరఖాస్తు తీసుకోవడం జరిగింది అట్టి రేషన్ కార్డులు అడిషన్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి గ్రామపంచాయతీలో గల చెట్లు విద్యుత్ తీగల కు తగులుచున్నాయి ప్రస్తుతం వర్షాలు సమీపిస్తున్న సందర్భంగా వర్షాలకు కరెంటు కు అంతరాయము కలుగును కావున చెట్లు కొమ్మలను తొలగించాలని సిపిఎం మండల నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి సిహెచ్ సత్తయ్య చెన్నారెడ్డి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

# మద్యం షాప్‌లో చోరీ




**చేగుంట మార్చు 30 నవభూమి–** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం శివారులోని మద్యం షాపులో చోరీ జరిగింది. గత రాత్రి గుర్తుతెలియని దుండగులు మద్యం షాపు షట్టర్ తొలగించి లోనికి చొరబడ్డారు. ఉదయం చోరీ విషయాన్ని గమనించిన స్థానికులు బాధితులకు సమాచారం అందించారు. రూ.50 వేల నగదు, 50 వేల విలువగల మద్యం సీసాలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# ఉగాది శుభాకాంక్షలు: టిఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి



**చేగుంట మార్చు 30 నవభూమి–** మెదక్: జిల్లా చేగుంట మండల ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలను టిఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని, శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ.. తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# చేగుంట మండల ప్రజలకు విశ్వ వాసు నామ సంవత్సర శుభాకాంక్షలు: మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**చేగుంట మార్చి 30 నవభూమి**- విశ్వవాసు నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని చేగుంట మండల ప్రజలకు విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్. ఉగాది మీ జీవితాన్ని ఆనందం, ఆరోగ్యం, శాంతితో నింపాలి.కొత్త సంవత్సరం మీకు విజయాలు, సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటూ మీకు,మీ కుటుంబ సభ్యులకు ఉగాది శు భాకాంక్షలు తెలిపినమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ఈ కొత్త సంవత్సరం మీ జీవితంలో వెలుగులు నింపాలని,ప్రతి రోజు సంతోషంగా గడవాలని మనసారా కోరుకుంటూనాని మాజీ చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు.కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ,ఆధ్యాత్మికతను పెంపొందించుకునే పండుగ ఉగాది అన్నిచేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు.ఈ పండుగ రోజు చేసుకునే ఉగాది పచ్చడి షడ్రుచులతో కూడి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.షడ్రుచుల కలయిక.. మనలోని భావోద్వేగాలకు ప్రతీక ఈ పచ్చడి. ఉగాది పండగ రోజున ప్రతీ ఒక్కరు ఉగాది పచ్చడిని సేవించడం ఆనవాయితీ. పంచాంగ శ్రవణం ద్వారా గ్రహాల ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు.తెలుగువారి సంవత్సరాది... ఉగాది. సంస్కృత పదమైన 'యుగాది' కాలక్రమంలో 'ఉగాది' అయింది.'ఉ' అంటే నక్షత్రం,'గ' అంటే గమనం అని చేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు

# దోమలో తై బజార్ వేలం పాట



**పరిగి,మార్చి 29 (నవభూమి )** వికారాబాద్ జిల్లా,దోమ మండల కేంద్రంలో శనివారం తై బజార్ వేలంపాటను దోమ మండలం ఎంపీడీవో గ్యామ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ తై బజార్ వేలంపాటలో మండల కేంద్రానికి చెందిన వెంకటయ్య అత్యధిక పాట పాడి ఒక లక్ష నలభై నాలుగు వేల రూపాయలకు అత్యధిక వేలం పాట పాడి దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఇంచార్జ్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజు రెడ్డి,మాలిష్ శివకుమార్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 29:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు హైదరాబాద్ వాస్తవ్యులు వెన్న కిరణ్ తేజ్-వాత్సల్య దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తు న్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణ రెడ్డి తెలిపారు. అన్నదానం చేయదల చిన వారు సేవా సమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యా సాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజలక్ష్మి, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీర మాచినేని వెంకటకృష్ణ, మాజీఈవో అల్లూరి విష్ణుమూర్తి, గొల్లపూడి వెంకటేశ్వర రావు, చొప్పవరపు శ్రీనివాసరావు, కాకుమాను లీలాకృష్ణ, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# వెలగొండ 11 కెవి విద్యుత్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

## వీపనగండ్ల విద్యుత్ ఏఈ భగవంతు నాయక్



**వీపనగండ్ల మార్చి 30 నవభూమి**- వీపనగండ్ల మండల కేంద్రం పరిధిలోని వెలగొండ 11 కెవి విద్యుత్ కు ఇతరులు ఎవరైనా అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏ ఈ భగవంతు నాయక్ హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ,వెలగొండ కెవి విద్యుత్ కు గుర్తుతెలియని వ్యక్తులు అంతరాయం కలిగిస్తూ విద్యుత్ వైర్లపైన కడ్డీలు గొలుసులు వేసి విద్యుత్ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఈ తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా అందరూ సహకరించాలని విద్యుత్ ఏఈ భగవంతు అన్నారు. వెలగొండ 11 కెవి విద్యుత్ కు అంతరాయం కలిగించే వ్యక్తులను ఎవరన్నా రైతులు గుర్తిస్తే 9440813504 గల నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని ఏఈ భగవంతుని నాయక్ తెలిపారు

# తెలంగాణలో ఎన్నిక ఏదైనా బిజెపిదే గెలుపు

**ఎర్రుపాలెం, నవభూమి,మార్చి 29 :** దేశంలో జెమలి ఎన్నికలు జరగాలన్నదే బిజెపి పార్టీ అభిమతమని ఎన్నిక ఏదైనా బిజెపిదే గెలుపు అని జిల్లా బిజెపి నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు.నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్రుపాలెంలో మండలపార్టీ అధ్యక్షుడు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జమిలిఎన్నికలపై చర్చ నడుస్తుందని బిజెపిదీనిపై అవగా హన కలిగిఉందని తెలిపారు.జెమిలి ఎన్నికల విధివిధానాలను కార్యకర్తలకు, నాయకులకు వివరించారు.ఎన్నికలలో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుచేసి నాయకులు గెలుపు పొందు తున్నారని విమర్శించారు.అసెంబ్లీ పార్లమెంటుకు ఎన్నికలు ఒకేసారి జరిగితే ప్రభుత్వలకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి పాలన కొరకు ఎదురు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడా నికి ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ,తెలంగాణ రాష్ట్రంలో కానీ ఇప్పటి వరకు ఏ ముఖ్య మంత్రి పై ఇంత వ్యతిరేకతలేదని రేవంత్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతకాని హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారి హామీలపై బిజెపి ప్రజాపోరాటం చేస్తుందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతఅనిగుర్తు చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు లేక పోవడం తో ప్రజాపాలన కుంటుపడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే పనులకు దారి మళ్ళిస్తుందని అన్నారు.పాలన చేతకాకపోతే ఎవరి దగ్గరైనా సలహాలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో బిజెపి అందిస్తున్న పథకాలనుబిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకొనిపోయి వారి కి వివరించాలన్నారు.ఎన్నికఏదైనా బిజెపి గెలుపు ఖాయం అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అనేవిదంగా బీజేపీ నేతలు నిత్యం కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రేవంత్ రెడ్డికి ఆర్థిక వ్యవస్థపైపట్టు లేదని, ప్రజలుతీవ్రవ్యతిరేకంగాఉన్నారని,రేవంత్ ఇచ్చిన హామీలుఅమలు చేయడం లేదని ,గ్రామాల్లో మౌళిక వసతులు లేవు అని అన్నారు.క్రేంద్రప్రభుత్వంనిధులుమంజూరు చేయడం లేదని,అందుకే ప్రభుత్వం పథకాలు అమలు చేయడం లేదని రేవంత్ రెడ్డి అనటం సిగ్గుచేటు అని అన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి నది,ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని రానున్న కాలం బిజెపి దేనిని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పుప్పాల బొల్లయ్య,దేవరకొండ కోటేశ్వరరావు,బాపట్ల రమేష్,సుమంత్, గరికపాటి పురుషోత్తం కన్నా రామకృష్ణ, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,ప్రేమ్ కుమార్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు



# నేటి నుండి శ్రీవిశ్వావసు నామ సంవత్సర ప్రారంభం

## ఉగాది పర్వదిన షడ్రుచుల సమ్మేళనం

**ఖమ్మం, నవభూమి మార్చి 29:** తెలుగు సంవత్సరాది ఉగాది. జీవన రాగాన్ని ఆలపించే కోయిల గానాలూ, మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాద వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది.

**ఉగాది నాడు ఏం చెయ్యాలి?**

ఉగాది అంటే ముందుగా గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనమైన ఆ ప్రసాదం సేవించడం తోపాటు ఆచరించాల్సిన శాస్త్రోక్త విధులున్నాయి. నూతన సంవత్సర ఆరంభాన్ని సూచిస్తూ ఉగాది ఎ ఆసన్నమయ్యే వేళ భగవత్ కీర్తనలు పాడుకుంటూ కాలక్షేపం చెయ్యాలి. ద్వారాలను తోరణాలతో అలంకరించాలి. తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు కలగలసిన పచ్చడిని ఆస్వాదించాలి. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్యదాయకమే. ముఖ్యంగా వేపపూత శరీరంలో చేరిన క్రిములను నశింపచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలనేందుకు ప్రతీకగా షడ్రుచులతో మిశ్రితమైన ఉగాది పచ్చడి సేవిస్తారు. ఎలాంటి అనుభవం ఎదురైనా స్థిరచిత్తంతో ఎదుర్కోవాలనే హితబోధ ఇందులో ఉంది. దాన్ని ఆరగించేముందు.

శతాయుర్వజ్రదేహాయ సర్వసంపత్కరాయచ
సర్వారిష్ట వినాశాయ నింబకం దళ భక్షణం అనే శ్లోకం పఠించాలి.

**పంచాంగ శ్రవణం ఎందుకు?**

మనం ఏం చేసినా సత్ఫలితాలను ఆశిస్తాం. అందుకే పంచాంగ శ్రవణానికి ప్రయోజనాలను కల్పించారు. మహర్షులు. తిథుల శ్రవణ ఫలితంగా సంపదలు, వార శ్రవణంతో దీర్ఘాయుష్షు, నక్షత్రం గురించి తెలుసుకోవడం వల్ల పాపహరణం, యోగ శ్రవణమూలంగా రోగ నివారణ, కరణ శ్రవణ ఫలంగా కార్యసిద్ధి ప్రాప్తిస్తాయన్నారు. కనుకనే ఉగాదినాడు పంచాంగ శ్రవణంతో తరిస్తారు.రాబోయే సంవత్సరంలో ఎలాంటి మంచి చెడులు జరగబోతున్నాయో తెలుసుకునేందుకు ఉగాదినాడు పంచాంగ శ్రవణం చేయడం పరిపాటి. పంచాంగమంటే తిథి వార నక్షత్ర యోగ కరణాలనే ఐదింటి కలయిక. బ్రహ్మదేవుడి ఐదు ముఖాల్లో తూర్పు ముఖం నుంచి తిథి, దక్షిణ ముఖం నుంచి వారం, పశ్చిమ ముఖం నుంచి నక్షత్రం, ఉత్తర ముఖం నుంచి యోగం, ఊర్ధ్వముఖం నుంచి కరణం అనీ తరిస్తారు.

**సేకరణ: ఆమంచి సురేష్ శర్మ**

# మే డే సందర్భంగా అందించే పురస్కారాల కొరకు నామినేషన్ ఫారాలను సమర్పించాలి

## ఉప కార్మిక కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి

## ఏప్రిల్ 10లోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలి

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి 29:** మే డే సందర్భంగా అందించే శ్రమ శక్తి, పారిశ్రామిక ఉత్తమ యాజమాన్య పురస్కారాల కొరకు ఏప్రిల్ 10 వ తేదీలోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలని ఉప కార్మిక కమిషనర్ కే. విజయభాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల కృషిని గౌరవించడం, సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలను ప్రోత్సహించడం కోసం కార్మిక శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మే డే ఉత్సవం ఈ ఏడాది కూడా 2025 మే 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించిన కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ప్రతిష్టాత్మక శ్రమ శక్తి పురస్కారాలు ప్రదానం చేయబడతాయని, ట్రేడ్ యూనియన్లతో, కార్మికులతో సఖ్యతను పరిరక్షించి, రాష్ట్ర ప్రగతికి విశేషంగా సహకరించిన చిన్న, మధ్య, పెద్ద తరహా పారిశ్రామిక యాజమాన్యాలకు ఉత్తమ యాజమాన్య పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, యాజమాన్యాలు ఖమ్మం ఉప కార్మిక కమీషనర్ కార్యాలయం నుండి నామినేషన్ ఫారాలు పొంది, సంబంధిత పత్రాలతో కలిపి ఏప్రిల్ 10వ తేదీ లోపు తిరిగి సమర్పించాలని, నామినేషన్ ప్రక్రియ, ఇతర వివరాల కోసం ఖమ్మం ఉప కార్మిక కమిషనర్ కార్యాలయంలో సంప్రదించాలని ఉప కార్మిక కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు